Adda247

| | |
|---|---|
| Test Paper : **II** | Test Booklet Serial No. : ____________________ |
| Test Subject : **HISTORY** | OMR Sheet No. : ____________________ |
| Test Subject Code : **A-13-02** | Hall Ticket No. ☐☐☐☐☐☐☐☐☐ (Figures as per admission card) |

**Name & Signature of Invigilator**

Name : ______________________ Signature : ______________________

**Paper : II**
**Subject : HISTORY**

Time : 1 Hour 15 Minutes | Maximum Marks : 100

Number of Pages in this Booklet : **24** | Number of Questions in this Booklet : **50**

### Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of fifty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested to open the booklet and compulsorily examine it as below :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.

   **Example :** (A) (B) ● (D)

   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. You have to return the test question booklet and OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the Examination Hall.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

### అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము యాభై బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో **ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.**
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.

   **ఉదాహరణ :** (A) (B) ● (D)

   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. పరీక్ష పూర్తయిన తర్వాత మీ ప్రశ్నపత్రాన్ని మరియు OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్షపర్యవేక్షకుడికి ఇవ్వాలి. వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

Adda247

# HISTORY
## చరిత్ర
## Paper – II
## పేపర్ – II

1. The first Paleolithic tool in India was discovered at
   (A) Bhimbetka
   (B) Pallavaram
   (C) Nevasa
   (D) Kupgal

2. Neolithic sites in Bihar show neolithic pottery containing
   (A) Plant material
   (B) Bones
   (C) Rice-husk
   (D) Fish bones

3. The NBP has been found at
   (A) Mohenjadaro
   (B) Taxila
   (C) Kotdizi
   (D) Dabarkot

4. The earliest known hominid skeletal find in India is found at
   (A) Burzoham
   (B) Kurnool caves
   (C) Hathnora
   (D) Bagor

1. భారతదేశంలో తొలి ప్రాచీన శిలాయుగపు పనిముట్టు కనుగొన్న ప్రాంతం
   (A) భీమ్ బేట్కా
   (B) పల్లవరం
   (C) నెవాస
   (D) కుప్గల్

2. బీహార్‌లోని నవీన శిలాయుగపు స్థావరాలలోని మృణ్మయ పాత్రలలో లభించిన అవశేషాలు
   (A) వృక్ష ధాతువులు
   (B) ఎముకలు
   (C) బియ్యపు పొట్టు
   (D) చేప ముళ్ళు

3. యన్.బి.పి. దొరికిన ప్రాంతం
   (A) మొహంజదారో
   (B) తక్షశిల
   (C) కోట్‌డిజి
   (D) దాబర్‌కోట్

4. భారతదేశంలో తొలి మానవ అస్థిపంజరం లభించిన చోటు
   (A) బూర్జహాం
   (B) కర్నూలు గుహలు
   (C) హత్నోర
   (D) బాగోర్

Adda247

5. The major difference between Varna and Jati is that

(A) Varna was formed after jati

(B) Jati was derived from Varna

(C) Varnas are only four but Jatis are many

(D) They are unrelated

6. Ashoka is mentioned by name in the inscription found at

(A) Dhauli

(B) Erragudi

(C) Rajulamandagiri

(D) Nittur

7. Jain philosophy is known as

(A) Syadvada

(B) Pudgala

(C) Sankhya

(D) Dvaita

8. The oldest among the Prajna Paramitha Buddhist texts is known as

(A) Khuddaka Nikaya

(B) Sraddhotpada-Sutra

(C) Ashtasāhasrika

(D) Lalitha Vistara

5. 'వర్ణా'నికి 'జాతి'కి మధ్యవున్న ప్రధాన వ్యత్యాసం

(A) జాతి తర్వాత వర్ణం ఆవిర్భవం

(B) వర్ణం నుంచి జాతి ఉత్పన్నమైంది

(C) వర్ణాలు నాలుగు, జాతులు అనేకం

(D) అవన్నియు అసంబంధమైనవి

6. అశోకుడిని పేరుతో పేర్కొన్న శాసనం కనిపించిన చోటు

(A) ధౌలి

(B) ఎర్రగుడి

(C) రాజుల మందగిరి

(D) నిట్టూరు

7. జైన తత్త్వాన్ని ఇలా అంటారు

(A) స్యాద్వాద

(B) పుద్గల

(C) సాంఖ్య

(D) ద్వైత

8. ప్రజ్ఞపారమిత బౌద్ధ గ్రంథాలలో ప్రాచీనమైనదిగా పేర్కొనబడింది

(A) ఖుద్దక నికాయ

(B) శ్రద్ధోత్పాద సూత్ర

(C) అష్టసాహస్రికా

(D) లలిత విస్తర

9. Kharavela of Kalinga fought with

1. Kanvas
2. Satavahanas
3. Cholas
4. Cheras
5. Pandyas

**Codes :**

(A) 1, 2, 5
(B) 1, 2, 3
(C) 1, 2, 4
(D) All the above

10. The main theme of Sangam literature is

(A) Philosophy
(B) Marriage
(C) War and Love
(D) Administration

11. Early Pallava inscriptions were composed in

1. Tamil
2. Prakrit
3. Sanskrit
4. Brahmi

**Codes :**

(A) 1, 3
(B) 2, 4
(C) 1, 2
(D) 2, 3

9. కళింగ రాజైన ఖారవేలుడు వీరితో యుద్ధంచేశాడు

1. కాన్వలు
2. శాతవాహనులు
3. చోళులు
4. చేరులు
5. పాండ్యులు

**సంకేతాలు :**

(A) 1, 2, 5
(B) 1, 2, 3
(C) 1, 2, 4
(D) పైవన్నియు

10. సంగమ్ సాహిత్యంలో ప్రధాన ఇతివృత్తం

(A) తత్త్వం
(B) పెళ్ళి
(C) యుద్ధము మరియు ప్రేమ
(D) పరిపాలన

11. తొలి పల్లవులు శాసనాలను ఈ భాషలో లిఖించారు

1. తమిళం
2. ప్రాకృతం
3. సంస్కృతం
4. బ్రాహ్మి

**సంకేతాలు :**

(A) 1, 3
(B) 2, 4
(C) 1, 2
(D) 2, 3

**12.** The Mathura School of Art sculptured the images of

1. Naked figure of the Tirtankara
2. The Head of Kanishka
3. Image of the Buddha
4. The Statue of Menander

(A) 1, 2, 3

(B) 1, 2

(C) 1, 3

(D) 1, 2, 3, 4

**13.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R).

**Assertion (A) :** Harappans extensively followed the grid system in town planning.

**Reason (R) :** There are evidences of the radial pattern in some Harappan sites.

(A) Both 'A' and 'R' are true and 'R' is the correct explanation of 'A'

(B) Both 'A' and 'R' are true but 'R' is not the correct explanation of 'A'

(C) 'A' is true but 'R' is false

(D) 'A' is false but 'R' is true

**12.** మధుర శిల్పంలో తయారైన శిల్పాలు

1. దిగంబర తీర్థంకర
2. కనిష్కుని శిరస్సు
3. బుద్ధుని ప్రతిమ
4. మినాండర్ విగ్రహం

(A) 1, 2, 3

(B) 1, 2

(C) 1, 3

(D) 1, 2, 3, 4

**13.** దిగువ పేర్కొనబడిన రెండు వివరణల్లో ఒకటి నిశ్చితవాక్యం (A) రెండవది కారణభూతం (R)

**నిశ్చిత వాక్యం (A) :** హరప్పా ప్రజలు పట్టణ నిర్మాణంలో అల్లిక పద్ధతిని అవలంబించారు

**కారణభూతం (R) :** హరప్పా స్థావరాలలో వృత్తాకార పద్ధతికి ఆధారాలున్నాయి

(A) 'A' మరియు 'R' రెండూ వాస్తవం, మరియు 'R' 'A' యొక్క ఖచ్చితమైన వివరణ

(B) 'A' మరియు 'R' రెండూ వాస్తవం, అయితే 'R' 'A' కి ఖచ్చితమైన వివరణ కాదు

(C) 'A' వాస్తవం, అయితే 'R' తప్పు

(D) 'A' తప్పు, అయితే 'R' వాస్తవం

Adda247

**14.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as reason (R).

**Assertion (A) :** Rigveda was never a popular text.

**Reason (R) :** It was a ritual text.

(A) Both ‘A’ and ‘R’ are true and ‘R’ is the correct explanation of ‘A’

(B) Both ‘A’ and ‘R’ are true but ‘R’ is not the correct explanation of ‘A’

(C) ‘A’ is true but ‘R’ is false

(D) ‘A’ is false but ‘R’ is true

**15.** Match List I with List II and select the correct answer from the codes given below.

**List I (Chalukyan Kings)**

A. Pulakesin I

B. Pulakesin II

C. Kirtivarman II

D. Vikramaditya II

**List II (Achievements)**

1. Founder of the Chalukyan
2. Visit of Hieun Tsang in his reign
3. Successful invasion of the Pallava kingdom and the repulsion of Arab invasion
4. Defeated by Dantidurga the founder of Rashtrakuta dynasty

**Codes :**

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 3 | 2 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 1 | 2 | 3 | 4 |
| (D) | 1 | 2 | 4 | 3 |

**14.** దిగువ పేర్కొనబడిన రెండు వివరణల్లో ఒకటి నిశ్చిత వాక్యం (A) రెండవది కారణభూతం (R)

**నిశ్చిత వాక్యం (A) :** ఋగ్వేదం ప్రాచుర్యం లేని గ్రంథం

**కారణభూతం (R) :** అది ఆచార సంబంధమైన గ్రంథం

(A) ‘A’ మరియు ‘R’ రెండూ వాస్తవం, మరియు ‘R’ ‘A’ యొక్క ఖచ్చితమైన వివరణ

(B) ‘A’ మరియు ‘R’ రెండూ వాస్తవం, అయితే ‘R’ ‘A’ కి ఖచ్చితమైన వివరణ కాదు

(C) ‘A’ వాస్తవం, అయితే ‘R’ తప్పు

(D) ‘A’ తప్పు అయితే ‘R’ వాస్తవం

**15.** పట్టిక I ని పట్టిక II తో జతపర్చి క్రింద ఇచ్చిన సంకేతాలలో సరైన సమాధానాలను ఎన్నుకోండి.

**పట్టిక I (చాళుక్య రాజులు)**

A. మొదటి పులకేశి

B. రెండవ పులకేశి

C. రెండవ కీర్తివర్మ

D. రెండవ విక్రమాదిత్య

**పట్టిక II (విజయాలు)**

1. చాళుక్య వ్యవస్థాపకుడు
2. అతని పరిపాలన కాలంలో హుయాన్‌త్సాంగ్ సందర్శన
3. పల్లవులపై విజయయాత్ర అరబ్బుల దండయాత్ర నిలువరించడం
4. రాష్ట్రకూట వ్యవస్థాపకుడైన దంతిదుర్గ చేతిలో ఓడింపబడెను

**సంకేతాలు :**

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 3 | 2 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 1 | 2 | 3 | 4 |
| (D) | 1 | 2 | 4 | 3 |

Adda247

16. The first Persian poet who used Hindi/ Sanskrit words in his writings was

(A) Abu-Raihan Alberuni

(B) Minhaj-ul-Siraj

(C) Amir Khusru

(D) Zia uddin Barani

17. 'Pallichanda' means

(A) Rent free lands given to Brahamanical temples

(B) Rent free lands given to Jaina and Buddhist temples

(C) Village lands of Medieval period

(D) Village offerings of Telangana region

18. The medieval city of 'kol' is presently called with this name

(A) Delhi

(B) Ajmir

(C) Alighar

(D) Ahamadabad

19. Which of the following is not correctly matched ?

(A) Rama Chandradev – Deogiri

(B) Pratapa Rudradev – Warrangal

(C) Viraballala – Dwarasamudra

(D) Virupaksha – Madhura

16. ఏ తొలి పర్షియన్ కవి తన రచనలలో హిందీ/సంస్కృత పదాలను వాడెను

(A) అబు–రిహాన్–అల్‌బేరూని

(B) మిన్‌హాజ్–ఉల్–సిరాజ్

(C) అమీర్ ఖుస్రూ

(D) జియా ఉద్దీన్ బరాని

17. పల్లిచంద అనగా

(A) హిందూ దేవాలయాలకు పన్ను లేకుండ భూములు ఇచ్చుట

(B) జైన, బౌద్ధదేవాలయాలకు పన్ను లేకుండ భూములు ఇచ్చుట

(C) మధ్యయుగ గ్రామ భూములు

(D) తెలంగాణా ప్రాంత గ్రామదానాలు

18. మధ్యయుగ కాలం నాటి "కోల్" పట్టణం ప్రస్తుతం ఈ పేరుతో పిలువబడుచున్నది

(A) ఢిల్లీ

(B) అజ్మీర్

(C) అలీఘర్

(D) అహమ్మదాబాద్

19. ఈ క్రింది వాటిలో ఏది సరైన జతకాదు

(A) రామచంద్రదేవ్ – దేవగిరి

(B) ప్రతాపరుద్రదేవ్ – వరంగల్

(C) వీరబళ్ళాల – ద్వారసముద్ర

(D) విరూపాక్ష – మధుర

Adda247

20. The Vachana Movement was popularised by

(A) Basaveswara

(B) Jnanadeva

(C) Vallabhacharya

(D) Shankaradeva

21. The Islamic law is called as

(A) Jahandari

(B) Dindari

(C) Shariah

(D) Shafai

22. Match the following :

| **List I** | **List II** |
|---|---|
| A. Sikka | 1. Letter of Investiture |
| B. Khutba | 2. Muslim theologian |
| C. Mansur | 3. Non-believer of Islam |
| D. Aalim | 4. Coin |
| E. Kafir | 5. Friday prayer |

Select the answer from the codes given below :

**Codes :**

| | A | B | C | D | E |
|---|---|---|---|---|---|
| (A) | 4 | 5 | 1 | 2 | 3 |
| (B) | 4 | 5 | 1 | 3 | 2 |
| (C) | 5 | 4 | 2 | 1 | 3 |
| (D) | 5 | 4 | 3 | 2 | 1 |

20. వచన ఉద్యమం ఎవరు ప్రాచుర్యంలోకి తెచ్చారు

(A) బసవేశ్వరుడు

(B) జ్ఞానదేవ

(C) వల్లభాచార్య

(D) శంకరదేవ

21. ఇస్లామిక్ చట్టం ఈ విధంగా పిలువబడుచున్నది

(A) జహాందారి

(B) దిన్‌దారి

(C) షహిరియ

(D) షఫాయి

22. పట్టిక I ని పట్టిక II తో జత పర్చి క్రింద ఇచ్చిన సంకేతాలలో సరైన సమాధానాలను ఎన్నుకోండి

| **I** | **II** |
|---|---|
| A. సిఖా | 1. మతపరమైన |
| B. ఖుద్బా | 2. ముస్లిం ధర్మనాయకులు |
| C. మన్‌సూర్ | 3. ఇస్లాంను నమ్మనివారు |
| D. అలీం | 4. నాణెం |
| E. కాఫీర్ | 5. శుక్రవారం నాటి ప్రార్థన |

సంకేతాలు

| | A | B | C | D | E |
|---|---|---|---|---|---|
| (A) | 4 | 5 | 1 | 2 | 3 |
| (B) | 4 | 5 | 1 | 3 | 2 |
| (C) | 5 | 4 | 2 | 1 | 3 |
| (D) | 5 | 4 | 3 | 2 | 1 |

Adda247

23. Krishnadevaraya defeated which Bijapur Sultan with the support of Portuguese soldiers ?

(A) Ahmed Shah

(B) Mohammad Shah

(C) Ismael Adil Shah

(D) Nadir Shah

24. Khalisa Lands of the Mughal period means

(A) Jagir Lands

(B) Crown Lands

(C) Fallow Lands

(D) Fertile Lands

25. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R)

**Assertion (A)** : All Mansabdars were Jagirdars but all Jagirdars were not Mansabdars

**Reason (R)** : A few Mansabdars were paid salary in cash and not through the assignment of Jagirs.

(A) Both 'A' and 'R' are true but 'R' is the correct explanation of 'A'

(B) Both 'A' and 'R' are true but 'R' is not the correct explanation of 'A'

(C) 'A' is true and 'R' is false

(D) 'A' is false but 'R' is true

23. ఈ క్రింద సూచించిన ఏ బీజాపూర్ సుల్తాన్‌ను క్రిష్ణ దేవరాయలు పోర్చుగీస్ సైనికుల సహాయంతో ఓడించెను

(A) అహమ్మద్ షా

(B) మహమ్మద్ షా

(C) ఇస్మాయిల్ ఆదిల్ షా

(D) నాదిర్ షా

24. మొఘల్ కాలంనాటి ఖలీసా భూములు అనగా

(A) జాగీర్ భూములు

(B) రాచ భూములు

(C) బంజర భూములు

(D) సారవంత భూములు

25. దిగువ పేర్కొనబడిన రెండు వివరణల్లో ఒకటి నిశ్చిత వాక్యం (A) రెండవది కారణభూతం (R)

నిశ్చిత వాక్యం **(A)** : అందరు మున్సబుదారులు జాగీర్ దారులు. కాని అందరు జాగీర్‌దారులు మున్సబుదారులుకారు

కారణభూతం **(R)** : కొద్ది మంది మున్సబుదారులకు జాగీర్ల రూపంలో కాకుండ వేతనాలు నగదు రూపంలో చెల్లించారు

(A) 'A' మరియు 'R' వాస్తవం. కాని 'R' 'A' కు ఖచ్చితమైన వివరణ

(B) 'A' మరియు 'R' వాస్తవం. కాని 'R' 'A' కు ఖచ్చితమైన వివరణ కాదు

(C) 'A' వాస్తవం 'R' తప్పు

(D) 'A' తప్పు 'R' వాస్తవం

Adda247

**26.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R).

**Assertion (A) :** Raziya Sultana was a successful administrator.

**Reason (R) :** She was ably supported by Ulemas

(A) Both 'A' and 'R' are true and 'R' is the correct explanation of 'A'

(B) Both 'A' and 'R' are true but 'R' is not the correct explanation of 'A'

(C) 'A' is true and 'R' is false

(D) 'A' is false but 'R' is true

**27.** Given below are two statements one labelled as Assertion (A) and the other labelled as Reason (R)

**Assertion (A) :** Baji Rao I assigned different territories to prominent Marata chiefs as their "Sphere of Influence"

**Reason (R) :** Various Marata chiefs began to rule their respective areas as independent rulers from the time of Baji Rao I

(A) Both 'A' and 'R' are true and 'R' is the correct explanation of 'A'

(B) Both 'A' and 'R' are true but 'R' is not the correct explanation of 'A'

(C) 'A' is true and 'R' is false

(D) 'A' is false and 'R' is true

**26.** దిగువ పేర్కొనబడిన రెండు వివరణల్లో ఒకటి నిశ్చిత వాక్యం (A) రెండవది కారణభూతం (R).

**నిశ్చిత వాక్యం (A) :** రజియా సుల్తాన విజయవంతమైన పరిపాలనాధ్యక్షురాలు

**కారణభూతం (R) :** ఆమెకు శక్తిమంతంగా ఉలేమాలు మద్దతు ఇచ్చారు

(A) 'A' మరియు 'R' వాస్తవం 'R' 'A' కు ఖచ్చితమైన వివరణ

(B) 'A' మరియు 'R' వాస్తవం. కాని 'R' 'A' కు ఖచ్చితమైన వివరణ కాదు

(C) 'A' వాస్తవం 'R' తప్పు

(D) 'A' తప్పు 'R' వాస్తవం

**27.** దిగువ పేర్కొనబడిన రెండు వివరణల్లో ఒకటి నిశ్చిత వాక్యం (A) రెండవది కారణభూతం (R)

**నిశ్చితవాక్యం (A) :** మొదటి బాజీరావు వివిధ ప్రాంతాలను మరాఠా ముఖ్యులకు వారి అధికారానికి లోబడే విధంగా వివిధ ప్రాంతాలను కేటాయించారు

**కారణభూతం (R) :** మొదటి బాజీరావు కాలం నుండి స్వతంత్రంగా తమ తమ ప్రాంతాలను వివిధ మరాఠా ప్రభువులు పాలించారు.

(A) 'A' మరియు 'R' వాస్తవం. కాని 'R' 'A' కి ఖచ్చితమైన వివరణ

(B) 'A' మరియు 'R' వాస్తవం. కాని 'R', 'A' కు ఖచ్చితమైన వివరణ కాదు

(C) 'A' వాస్తవం 'R' తప్పు

(D) 'A' తప్పు 'R' వాస్తవం

**28.** Match the following

| **List I** | **List II** |
|---|---|
| A. Iqta | 1. Crown lands whose revenue was meant for the maintenance of Sultan and his household |
| B. Khalisa | 2. Land assigned to religious persons or institutions |
| C. Inam | 3. Land assigned to officers in lieu of salary |
| D. Madad-i-Mash | 4. Land assigned to artists |
| E. Dar-ul-herb | 5. Land of the Infidels |

Select the answer from the codes given below :

**Codes :**

| | A | B | C | D | E |
|---|---|---|---|---|---|
| (A) | 3 | 1 | 4 | 2 | 5 |
| (B) | 3 | 1 | 2 | 5 | 4 |
| (C) | 1 | 3 | 2 | 4 | 5 |
| (D) | 4 | 2 | 1 | 5 | 3 |

**29.** Arrange the following battles of the Mughal period in chronological order

I. Battle of Ghagra

II. Battle of Gujarat

III. First battle of Panipat

IV. Battle of Chunar

V. Battle of Khanawa

Select the answer from the codes given below :

**Codes :**

(A) III II I V IV

(B) II IV III I V

(C) IV II V I III

(D) III V I IV II

**28.** పట్టిక I ని పట్టిక II తో జతపర్చి క్రింద ఇచ్చిన సంకేతాలలో సరైన సమాధానాలను ఎన్నుకోండి.

| I | II |
|---|---|
| A. ఇక్త | 1. సుల్తాన్ ఖర్చు నిమిత్తం, రాచ భూవములనుండి వచ్చిన ఆదాయం |
| B. ఖలీస | 2. మతగురువులకు, సంస్థలకు ఇచ్చిన భూములు |
| C. ఇనాం | 3. జీతం నిమిత్తం అధికారులకు ఇచ్చిన భూములు |
| D. మదదె–ఐ–మాష్ | 4. కళాకారులకు కేటాయించిన భూములు |
| E. దారు–ల్–హరబ్ | 5. నాస్తికుల భూములు |

**సంకేతాలు :**

| | A | B | C | D | E |
|---|---|---|---|---|---|
| (A) | 3 | 1 | 4 | 2 | 5 |
| (B) | 3 | 1 | 2 | 5 | 4 |
| (C) | 1 | 3 | 2 | 4 | 5 |
| (D) | 4 | 2 | 1 | 5 | 3 |

**29.** క్రింద సూచించిన మొఘలు కాలంలో జరిగిన యుద్ధాలను వరుస క్రమములో కూడ్చుము

I. ఘూ గ్రా యుద్ధం

II. గుజరాతి యుద్ధం

III. మొదటి పానిపట్ యుద్ధం

IV. చునార్ యుద్ధం

V. కాన్వా యుద్ధం

**సంకేతాలు :**

(A) III II I V IV

(B) II IV III I V

(C) IV II V I III

(D) III V I IV II

30. Arrange the successors of Shivaji in chronological order

I. Rajaram

II. Ram Raja

III. Shambaji

IV. Sahu

V. Shivaji II

Select the answer from the codes given below :

(A) III II V I IV

(B) III I V IV II

(C) II IV V I III

(D) V III I IV II

31. The main object of the East India Company in its trade with India was

(A) To establish markets in India for British manufacturers

(B) To establish a monopoly of trade and thereby to profit by it

(C) To carry away raw material for British manufacturers

(D) To acquire territories in India

30. శివాజి వారసులను వరసక్రమంలో అమర్చుము

I. రాజారామ్

II. రామ్‌రాజ

III. షంబాజి

IV. సాహు

V. శివాజి II

**సంకేతాలు :**

(A) III II V I IV

(B) III I V IV II

(C) II IV V I III

(D) V III I IV II

31. ఈస్ట్ ఇండియా కంపెని భారతదేశంతో వర్తకం చేయుటకు ప్రధాన లక్ష్యం

(A) బ్రిటిష్ ఉత్పత్తిదారుల కొరకు భారతదేశంలో మార్కెట్టులను ఏర్పరచుట

(B) వర్తక విధానంలో గుత్తాధిపత్యాన్ని లాభాలకోసం ఏర్పరచుట

(C) బ్రిటిష్‌ఉత్పత్తిదారుల కొరకు ముడిసరుకు తీసుకు వెళ్లడం

(D) భారతదేశంలో స్థావరాలను పొందటం

Adda247

**32.** One of the points given below relating to the impact of British colonialism is not correct

(A) The British introduced the Zamindari system in India

(B) The British colonialism led to the rise of a class money lenders which occupied a dominant position in the rural economy

(C) British colonialism led to the destruction of handloom and spinning wheels which formed the pivot of Indian economy

(D) British colonialism relieved pressure on agriculture as a result number of people given up agriculture

**33.** Which one of the following destroyed the peasant's rights over the land cultivated by them ?

(A) Annual settlement

(B) Mahalwari system

(C) Permanent settlement

(D) Quinquennial settlement

**32.** ఈ క్రింద ఇచ్చిన ఏ అంశం బ్రిటీష్‌వలసవాదం ప్రభావాన్ని తెలియజేసే అంశం ఒప్పుకాదు

(A) బ్రిటీష్‌వారు జమిందారి వ్యవస్థను భారతదేశంలో ప్రవేశపెట్టడం

(B) గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వడ్డీ వ్యాపారుల వర్గాన్ని వారి ఆధిపత్య స్థానము పెంపుదలకు బ్రిటీష్‌వలసవాదం దోహదపడుట

(C) భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైన చేనేత మరియు రాట్నం యొక్క నిర్మూలనకు బ్రిటీష్ వలసవాదం దోహదపడుట

(D) బ్రిటిష్‌వలసవాద ఫలితంగా వ్యవసాయం పై ఒత్తిడి తగ్గి, ఎక్కువ మంది వ్యవసాయాన్ని వదలి పెట్టుట

**33.** ఈ క్రింద ఈయబడిన ఏ అంశం రైతుల యొక్క భూమి సాగు హక్కులను నిర్మూలించెను

(A) యాన్యువల్ సెటిల్‌మెంట్సు

(B) మహల్‌వారి సిస్టమ్

(C) పర్మనెంటు సెటిల్‌మెంట్సు

(D) పంచవర్షీయ సెటిల్‌మెంట్

**34.** Who gained maximum on account of East India Company's monopoly over internal trade ?

(A) The employees of the company

(B) Petty Indian traders

(C) The share-holders of the company

(D) The British Government

**35.** The Asiatic Society of Bengal was founded by

(A) Raja Ram Mohan Roy

(B) Warren Hastings

(C) Sir William Jones

(D) Lord Cornwallis

**36.** Put the following in correct chronological order

I. Permanent settlement

II. Subsidiary Alliance

III. Doctrine of Lapse

IV. Partition of Bengal

(A) I, II, III, IV

(B) III, II, IV, I

(C) I, IV, II, III

(D) II, I, III, IV

**34.** ఈస్ట్ ఇండియా కంపెనీ అంతర్గత వ్యాపార గుత్తాధిపత్యం వల్ల అధికంగా లాభం పొందినవారు

(A) కంపెనీ ఉద్యోగులు

(B) భారతీయ చిల్లర వ్యాపారులు

(C) కంపెనీ సహభాగస్వాములు

(D) బ్రిటీష్ ప్రభుత్వం

**35.** బెంగాల్ ఆసియాటిక్ సొసైటీ వ్యవస్థాపకులు

(A) రాజారాం మోహన్‌రాయ్

(B) వారన్ హేస్టింగ్స్

(C) సర్. విలియం జోన్స్

(D) లార్డ్ కారన్‌వాలీస్

**36.** క్రింది వాటిని క్రమానుగత శ్రేణిలో గుర్తించండి

I. పర్మినెంట్ సెటిల్‌మెంట్

II. సైన్య సహకార పద్ధతి

III. రాజ్య సంక్రమణ సిద్ధాంతం

IV. బెంగాల్ విభజన

(A) I, II, III, IV

(B) III, II, IV, I

(C) I, IV, II, III

(D) II, I, III, IV

Adda247

**37.** The British introduced agrarian changes in India with a view to

(A) Improving the conditions of India's peasants

(B) To fully exploit the available resources

(C) Increasing their income from land revenue

(D) Pleasing the Zamindars who were their staunch supporters

**38.** Which poet and political thinker first gave the idea of a separate Muslim State for the Indian Muslims in 1930 ?

(A) Chaudhary Rehmat Ali

(B) M.A. Jinnah

(C) Mohammad Iqbal

(D) Sikandar Hayat Khan

**39.** Which one of the following is correctly matched ?

(A) "Do or Die" - Nehru

(B) "Swaraj is My Birth Right" – M. Gandhi

(C) "Give me Blood I will give you Freedom" – S.C. Bose

(D) "Independence through Non-Violence must be our Aim" – B.G. Tilak

**37.** బ్రిటీష్ ప్రభుత్వం భారతదేశంలో వ్యవసాయరంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టడానికి గల కారణం

(A) భారతీయ రైతుల పరిస్థితిని మెరుగుపర్చడం

(B) అందుబాటులో ఉన్న వనరులను వినియోగం చేయడం

(C) భూమి శిస్తు ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడం

(D) బ్రిటీష్‌వారి మద్దతుదారులైన జమిందారుల మెప్పు కోసం

**38.** 1930 లో ప్రప్రథమంగా భారతీయ ముస్లీంల కోసం ప్రత్యేక రాజ్యం ఉండాలని భావించిన కవి, రాజకీయ తత్త్వవేత్త

(A) చౌదరి రహమత్ అలీ

(B) ఎం. ఎ. జిన్నా

(C) మహమ్మద్ ఇక్బాల్

(D) సికిందర్ హయత్‌ఖాన్

**39.** కింది వాటిలో సరియైన దాన్ని గుర్తించండి

(A) "డూ ఆర్ డై" - నెహ్రూ

(B) స్వరాజ్యం నా జన్మహక్కు – మహాత్మాగాంధీ

(C) ''గివ్ మి బ్లడ్ ఐ విల్ గివ్ యు ఫ్రీడం'' – యస్.సి.బోస్

(D) ''ఇండిపెండెన్స్ త్రూ నాన్–వయొలెన్స్ మస్ట్ బి అవర్ ఎయిమ్'' – బి.జి. తిలక్



Adda247

**40.** Match List I with List II and select the correct answer using the codes given below :

| **List I** | **List II** |
|---|---|
| A. Theosophical society | 1. Madam Blavatsky |
| B. Swarajist Party | 2. C.R. Das |
| C. Brahma Samaj | 3. Raja Ram Mohan Roy |
| D. Arya Samaj | 4. Swami Dayanand |

**Codes :**

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 2 | 1 | 3 | 4 |
| (D) | 4 | 3 | 2 | 1 |

**41.** The money-lending class which was a product of British colonialism

(A) Helped the peasants at the time of need

(B) Provided loans to needy farmers at nominal rates

(C) Exploited the peasants by charging them exhorbitant interests

(D) Provided leadership to the peasants revolts

**40.** పట్టిక I పట్టిక II తో జతపరిచి క్రింద ఇచ్చిన సంకేతాలలో సరియైన సమాధానాలను ఎన్నుకోండి

| **పట్టిక I** | **పట్టిక II** |
|---|---|
| A. థియోసాఫికల్ సొసైటీ | 1. మేడం బ్లావట్స్కీ |
| B. స్వరాజ్ పార్టీ | 2. సి.ఆర్. దాస్ |
| C. బ్రహ్మసమాజ్ | 3. రాజారాంమోహన్‌రాయ్ |
| D. ఆర్య సమాజ్ | 4. స్వామి దయానంద్ |

**సంకేతాలు :**

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 2 | 1 | 3 | 4 |
| (D) | 4 | 3 | 2 | 1 |

**41.** బ్రిటీష్‌వలసవాద సృష్టివడ్డీ వ్యాపార వర్గం

(A) భారతీయ రైతుల అవసరానికి సాయపడ్డారు

(B) నామమాత్రపు వడ్డీతో రైతులకు రుణసౌకర్యం కల్పించారు

(C) అత్యధిక వడ్డీ రేట్లతో భారతీయ రైతులను దోపిడి చేశారు

(D) రైతు తిరుగుబాట్లకు నాయకత్వాన్ని అందించారు

Adda247

42. Which one of the following statements correctly defines the term "Drain Theory" as propounded by Dadabhai Naoroji ?

(A) that the resources of the country were being utilized in the interest of Britain

(B) that a part of India's national wealth or total annual product was being exported to Britain for which India got no material returns

(C) that the British industrialists were being given an opportunity to invest in India under the protection of the imperial power

(D) that the British goods were being imported to the country making it poorer day by day

43. The 'Vatican City' is

(A) The city of the Kings

(B) The city of the Ulemas

(C) The city of the Apostals

(D) The city of the Popes

42. దాదాబాయి నౌరోజీ ప్రతిపాదించిన 'డ్రెయిన్ థియరీ' ని క్రింది వాటిలోని ఏ ప్రకటన సరిగా నిర్వచించింది

(A) బ్రిటన్ ప్రయోజనాల కోసం భారతీయ వనరులు వినియోగింపబడుతున్నాయి

(B) భారత జాతీయ సంపదలో కొంతభాగం లేదా ఆ సంవత్సరంలోని పూర్తి ఉత్పత్తులను బ్రిటన్‌కు ఎగుమతి చేస్తున్నప్పటికి తిరిగి వాటిద్వారా భారతదేశం ఎలాంటి ప్రయోజనాలు పొందడం లేదు

(C) సామ్రాజ్యవాద ప్రభుత్వ రక్షణతో బ్రిటీష్ పారిశ్రామికవేత్తలకు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి అవకాశం కలుగుతోంది

(D) భారతదేశాన్ని రోజురోజుకి బీదదేశంగా మారుస్తూ బ్రిటన్ వస్తుత్పత్తులు దిగుమతి చేయబడుతున్నాయి.

43. "వాటికన్ సిటీ"

(A) రాజుల నగరం

(B) ఉలేమాల నగరం

(C) దైవదూతల నగరం

(D) పోప్‌ల నగరం

44. The prince who never stepped in to the sea but got the title 'Navigator' was

(A) John II

(B) Henry VIII

(C) Philip II

(D) Louius XIV

45. The critic of Marxian theory of history is

(A) Robert Browne

(B) Thomas Carlie

(C) Trevaroper

(D) D.N. Jha

46. 'Sigilography' in historical method indicate

(A) Study of Inscriptions

(B) Study of Coins

(C) Study of Seals

(D) Study of Language

44. ఏనాడు సముద్ర ప్రవేశం చేయకుండా "నావిగేటర్" బిరుదు పొందిన యువరాజు

(A) జాన్ II

(B) హెన్రీ VIII

(C) ఫిలిప్ II

(D) లూయిస్ XIV

45. మార్క్సిస్టు చరిత్ర సిద్ధాంత విమర్శకులు

(A) రాబర్ట్ బ్రౌన్

(B) థామస్ కార్లీ

(C) ట్రెవరోపెట్

(D) డి.ఎన్.ఝా

46. చారిత్రక పద్ధతిలో "సిగిలోగ్రఫీ" దీన్ని తెలియపరుస్తుంది

(A) శాసనాల అధ్యయనం

(B) నాణెల అధ్యయనం

(C) ముద్రల అధ్యయనం

(D) భాషల అధ్యయనం

Adda247

Read the following passage carefully and choose the correct answer of the questions that follow (Q.No. **47-50**) :

The position of women in the social structure is often marginalized in most modern writings pertaining to the period under study. However, that woman did enjoy an important place in Vengi Chalukyan society is known to us from their visibility as patrons and their involvement in different socio-religious and cultural activities during this period.

A glimpse into the inscription of the Vengi Chalukyas, shows that women during this period did not really conform to orthodox rules, but enjoyed considerable freedom in disposing off their personal property (*stridhana*), which they inherited from their parents at the time of their marriage. The Chimbuluru grant of Gunaga Vijayaditya III refers to his wife Chella or Challaka as the donor of the village Chimbulur to a brahmana. The Kaluchumbarru grant of Amma II on the other hand, referes to his wife Chamekamba as having donated the

**క్రింద పేర్కొన్న పాఠ్యాంశంను పరిశీలించి దాని క్రింద అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలను వ్రాయండి.**

ఈ కాలానికి సంబంధించిన ఆధునిక అధ్యయనాలలో సామాజిక చట్రంలో స్త్రీ స్థానం గురించిన ప్రస్తావన నామమాత్రం. అయితే, వారు సమాజంలో పోషకులుగా ఆ కాలపు భిన్న సామాజిక, ధార్మిక సాంస్కృతిక కార్యకలాపాలలో పాల్గొనే వారుగా వేంగీ చాళుక్య సమాజంలో దర్శనమిస్తారు. అలా ప్రముఖ స్థానాన్నే వహించినట్లు తెలియవస్తుంది.

స్త్రీలంతగా సనాతన సంప్రదాయాలను పట్టుకుని వేళ్ళాడక, పెళ్ళి సమయంలో తమ తల్లిదండ్రుల నుండి వచ్చిన స్త్రీ ధనం విషయంలో తగినంత స్వాతంత్ర్యం వహించే వారని

వేంగీ చాళుక్యుల శాసనాలు చెప్తాయి (సింధియా టాల్‌బోట్ 2001 : 84) గుణగ (మూడవ) విజయాదిత్యుని భార్య చెల్ల లేక చల్లక ఓ బ్రాహ్మణుడికి చింబులూరు గ్రామాన్ని దానమిచ్చినట్టుగా చింబలూరు శాసనం చెప్తుంది (ఇఏ III : 6 –15). రెండవ అమ్మరాజు కలుచుంబర్రు దాన శాసనం అతని భార్య చామెకాంబ కలుచుంబర్రు గ్రామాన్ని ఓ జైనాచార్యుడు అర్హనందనునకు దానమిచ్చినట్లు చెప్తుంది (ఇఐ VII : 179 – 192). మూడవ విష్ణువర్ధనుని ముసిని కొండ శాసనం, మొదటి కుబ్జ విష్ణువర్ధనుని భార్య మహాదేవి తన సాహితీ ప్రతిభ తెలిసే విధంగా శాసన రచయిత్రి ఆజ్ఞప్తిగా కూడా పేర్కొంటుంది (జె ఏ హెచ్ ఆర్ ఎన్ XVI:

village Kaluchumbarru to a Jain teacher Arhanandin. In the Musinikonda inscription of Vishnuvardhana III, Ayyana Mahadevi, wife of Kubja Vishnuvardhana I, is mentioned as the writer and executor of the charter, exhibiting her literary skills. These instances throw considerable light on the enhanced social position and the nature of their property rights that they enjoyed. Further, these examples also show how women as patrons exercised 'control' over their wealth, its disposal and the power and prestige they partook in, as owner of their property, with in the socio-economic structure of the period and cultural significance that was attached to the patronization of different religious groups that provided them with social identity.

**47.** The better position of women in Vengi Chalukyan period is visible in

(A) Involvement in Socio-religious and cultural activities

(B) Vedic Rituals

(C) Contemporary writings

(D) In temple panels

48 – 49). స్త్రీల సామాజిక ఉన్నతస్థాయి, వారి ఆస్తి హక్కుల స్వభావం ఈ ఉదాహరణ వల్ల మనకు తెలుస్తుంది. ఆ పైన, పోషకులుగా స్త్రీలు తమ ధనం పై అధికారం కలిగి ఉండటంలో, దాన్ని ఇవ్వటంలో, ఆస్తిని యజమానురాళ్ళుగా అనుభవించడంలో వారి శక్తి, పరువు–ప్రతిష్ఠలు మనకి ఉదాహరణలు చాటిచెప్తాయి. ఆ పైన, ఆ కాలపు సామాజిక, ఆర్థిక చట్రంలో భిన్న ధార్మిక బృందాలకు ప్రాపకం ఇవ్వటంలోని సాంస్కృతిక ప్రాముఖ్యతను, అలా స్త్రీలు సామాజిక గుర్తింపు పొందటాన్ని ఇవి సూచిస్తాయి (అరుణ పరితి 2007 : 135).

**47.** వేంగి చాళుక్యుల పాలనలో స్త్రీలకు మెరుగైన స్థానం క్రిందివాటిలో దేనిలో స్పష్టమవుతుంది

(A) సాంఘిక, మత, సాంస్కృతిక రంగాల్లో భాగస్వామ్యం

(B) వైదిక సంస్కారాల్లో భాగస్వామ్యం

(C) సమకాలీన రచనలు

(D) ఆలయ సముదాయాల్లో

**48.** Women inherited 'Stridhana' at the time of

(A) Their birth itself

(B) The death of their husband

(C) Attaining puberty

(D) Their marriage

**49.** Ayyana Mahadevi apart from being a queen was also a

(A) Artist

(B) Painter

(C) Writer

(D) Dancer

**50.** Women's authority over 'Stridhana' is displayed through

(A) Donations of villages

(B) Donations for temples

(C) Donations to Arts and Crafts

(D) Donations to rituals

**48.** 'స్త్రీ ధనం' ను స్త్రీలు ఏ సందర్భంలో పొందేవారు

(A) జన్మతః

(B) భర్త మరణం వల్ల

(C) రజస్వల అయినప్పుడు

(D) వివాహం

**49.** రాణి గానేకాక 'అయ్యన మహాదేవి' మరో విధంగా కూడా ప్రాచుర్యం పొందారు

(A) కళాకారిణి

(B) చిత్రకారిణి

(C) రచయిత్రి

(D) నాట్యకర్త్రి

**50.** 'స్త్రీధనం' మహిళల ఆధిక్యతను దేని ద్వారా బహిర్గత పరచబడింది

(A) గ్రామాల దానం

(B) ఆలయాలకు దానం

(C) కళలకు, హస్తకళలకు దానం

(D) సంస్కారాలకు దానం

Adda247

**Space for Rough Work**

Adda247

**Space for Rough Work**

Adda247